

అయోధ్యలో ప్రముఖుల సందడి

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, మంగళవారం 23-1 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 123 | పేజీలు : 4 | వెల : 5-00



## నేడు ఉరవకొండలో సిఎం జగన్ పర్యటన

- డ్వాక్రా మహిళల ఖాతాల్లో నగదు జమ

-సిఎం రాక సందర్భంగా భారీగా బందోబస్తు

వివరాలు 2లో

## పదేళ్లలో పూలే ఇప్పుడే గుర్తుకు వచ్చారా

- పూలే స్ఫూర్తితోనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు
- పూలే పేరునే ప్రజాభవన్‌కు పెట్టుకున్నాం
- ఎమ్మెల్సీ కవితకు పొన్నం స్ట్రాంగ్ కౌంటర్

మిగతా 2లో



## బాలరాముడి సేవలో ప్రముఖులు

- చినజీయర్ సహా ప్రముఖుల అయోధ్యకు రాక
- ఇదోక అద్భుత అనుభూతి అన్న పవన్ కళ్యాణ్

వివరాలు 2లో



# జగదీశ్ రెడ్డి బండారం బయటపెడుతాం



**నల్లగొండ,జనవరి22: జర్నలిస్ట్** వార్త, తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక శాఖలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. గత పాలకులు చేసిన తప్పులను ఎత్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్ అయ్యారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఛత్తీస్ ఘడ్ కరెంట్ కొనుగోళ్లలో దోపిడీలు బయట పెడుతున్నాననే తనపై జగదీష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు

- మిగతా 2లో పేజిలో

### పార్టీకి ప్రభుత్వానికి మధ్య

# సమన్వయ లోపం

### సోషల్ మీడియా దుష్ప్రచార ప్రభావం

### అభూతకల్పనలు, అబద్ధాల ప్రచారం

### ఓటమికి ఇదే కారణమంటూ కెటిఆర్ విశ్లేషణ



**హైదరాబాద్,జనవరి22: జర్నలిస్ట్ వార్త,** పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్ట లేకపోయామన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు.

- మిగతా 2లో పేజిలో



2లో

దీపకాంతుల్లో

# వెలుగుల్లో అయోధ్య

ప్రధాని పిలుపుతో దపీఆలు వెలిగించిన ప్రజలు

అధికార నివాసంలో జ్యోతి వెలిగించిన మోడీ

### అసోంలో రాహుల్‌కు

# చేదు అనుభవం

### రాహుల్ గాంధీకి ఆలయంలోకి నిరాకరణ

### ఆందోళనకు దిగిన రాహుల్



**గౌహతి,జనవరి22 జర్నలిస్ట్ వార్త,**

రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టిన తొలిరోజు నుంచే అనేక చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. మణిపుర్ లో పాదయాత్ర ముగించుకుని అసోంలో అడుగుపెట్టిన సమయంలో యాత్ర నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. అనుమతి లేని ప్రాంతాల్లో పాదయాత్ర కొనసాగించారని ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే సోమవారం ఉదయం బటాద్రవ థాన్ అనే ఆలయ దర్శనానికి వెళ్లిన రాహుల్ గాంధీని.. అక్కడి అధికారులు లోపలికి అనుమతిని నిరాకరించారు. దీంతో రాహూల్ గాంధీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. 'మేం ఆలయాన్ని దర్శించుకోవాల నుకుంటున్నాం. నేనేం నేరం చేశా? ఎందుకు ఆలయంలోకి అనుమతించడం లేదు?.. మేం సమస్యల్ని సృష్టించడానికి రాలేదు. కేవలం పూజలు చేసి వెళ్తాం. ఆలయంలో ఎవరు ప్రవేశించాలో కూడా ప్రధాని మోదీనే నిర్ణయిస్తారా ఏంటి? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే అలయంలోకి ప్రవేశించడాన్ని ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను నిలదీశారు. ఈ ఘటన తర్వాత నాగోవ్‌లో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఇదిలా ఉంటే ఆలయ ఆలయ అధికారులు పలు విషయాలు వెల్లడించారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కొనసాగుతున్నందున దర్శనాన్ని తాత్కాలికంగా మూసివేశామని

- మిగతా 2లో పేజిలో



# మన రాముడు వచ్చేసాడు

- ఇక టెంట్లో ఉండాల్సిన పనిలేదు
- శతాబ్దాల నిరీక్షణకు తెర
- సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈ ఉజ్వల ఘట్టం
- ఎక్కడో లోపం వల్నే ఇన్నాళ నిరీక్షణ
- అందుకు రాముడిని క్షమాపణలు కోరుకుంటున్నా
- మన ఆస్తి..అస్తిత్వం..సత్యం అంతా రాముడే
- కొత్త కాలచక్రం మొదలయ్యింది
- ఉద్వేగపూరతి ప్రసంగంలో ప్రధాని మోడీ

**అయోధ్య,జనవరి22 జర్నలిస్ట్ వార్త,**

రాముడు వచ్చేశాడు..మన రాముడు వచ్చేశాడు..ఇక టెంటులో ఉండా÷-లసిన ఖర్మ రాముడికి లేదు... నభూతో నభవిష్యతి అనే రీతిలో అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ట అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. 'సియావర్ రామ్ చంద్ర కీ జై, హమారే రామ్ ఆ గయా హై' అంటూ అతిథులు, రామభక్తుల హర్షాతిరాకాలు మధ్య తన

మిగతా 2లో

మంగళవారం 23 జనవరి 2024 వార్త

# నేడు ఉరవకొండలో సీఎం జగన్ పర్యటన

అనంతపురం,జనవరి22 ఏపీలో డ్వాక్రా మహిళలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి శుభవార్త అందించారు. వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొని డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేయనున్నారు. సీఎం వైఎస్ జగన్ మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండలో పర్యటించనున్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించి.. కంప్యూటర్ బటన్ నొక్కి డ్వాక్రా సంఘాల నగదు జమ చేయనున్నారు. ప్రభుత్వం ఇదివరకే వైఎస్సార్ ఆసరా కింద మూడు విడతల్లో రూ.19,175.97 కోట్లు డ్వాక్రా మహిళలకు అందించింది. నాలుగో విడత కిందట రూ.6,394.83 కోట్ల మొత్తాన్ని 78 లక్షల మంది ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లబ్దిదారుల జాబితాపై ఏమైనా సందేహాలు ఉన్నవారు హెల్ప్‌లైన్ నంబర్ 0863-2347302 కు కాల్ చేయవచ్చు. సీఎం వైఎస్ జగన్ జనవరి 23వ తేదీన ఉదయం 9 గంటలకు గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి 9.45 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుంటారుపుట్టపర్తి ఎయిర్ పోర్టు నుంచి జగన్ హెలికాప్టర్‌లో బయల్దేరి 10.30 గంటలకు ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అనంతరం 10.30 నుంచి 10.40 గంటల వరకు ప్రజాప్రతిధుల తో సీఎం జగన్ మాట్లాడతారు. అక్కడి నుంచి బహిరంగ సభావేదిక వద్దకు వెళ్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.35 గంటల వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించనున్నారు. స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా సంఘాల) మహిళలతో సీఎం జగన్ మాట్లాడి వారి వివరాలు తెలుసుకుంటారు. అనంతరం కార్యక్రమంలో సీఎం జగన్ ప్రసంగిస్తారు. తరువాత వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కింద డ్వాక్రా సంఘాల ఖాతాల్లో ఆయన నగదు జమ చేస్తారు. కార్యక్రమం పూర్తయ్యాక జగన్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలతో చర్చిస్తారు

మధ్యాహ్నం దాదాపు 2 గంటలకు అక్కడి నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2.30కు పుట్టపర్తి ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని.. అక్కడి నుంచి విమానంలో గన్నవరం బయలుదేరతారు.

. ఇదివరకే సత్యసాయి ఎయిర్ పోర్ట్ పరిసరాలను ఆయన పరిశీలించారు. సీఎం జగన్ పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుని... ఇక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఉరవకొండ

వెళ్తారన్నారని చెప్పారు. కార్యక్రమం పూర్తయ్యాక తిరిగి ఎయిర్ పోర్టుకు చేరుకుని ఇక్కడి నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు ప్రత్యేక విమానంలో వెళతారని చెప్పారు. సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పనిచేయాలని సిబ్బంది, అధికారులను ఆదేశించారు.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయ లోపం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం తెలంగాణ భవన్‌లో నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు మొదలవుతా యన్నారు. తాము ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు.. కాంగ్రెస్ వాళ్ళు ఉలికిపడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని.. అయినా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారని మండిపడ్డారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మిమాంస వీడాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని సూచించారు. కోమటి రెడ్డి గత నవంబర్‌లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారన్నారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డికే పంపించా లన్నారు. సాగర్ ఆయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ కేంద్రం చేతిలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాం సాగర్ చివరి ఆయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయట




పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీఆర్ఎస్‌ను కాలుస్తారట అంటూ వ్యాఖ్యలు చేశారు. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ - బీజేపీ అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. అదానీని రాహుల్ దొంగ అన్నారని.. రేవంత్ దొర అంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలే పార్టీకి కథనాయకులు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో నల్లగొండ నియోజకవర్గంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉందన్నారు. చివరిగా నల్లగొండ రివ్యూ చేస్తున్నామని గత 16 సమావేశాల తీరు చూస్తే కార్యకర్తలే పార్టీకి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. నల్లగొండ లో ఎన్నికల ప్రచార సరళి మనకు అనుకూలంగా ఉన్నట్టే అనిపించిందన్నారు. ఎక్కడా ఓటమి పై అనుమానాలు రాలేదు కానీ ఎన్నికల ఫలితాలు మరోలా వచ్చాయన్నారు. సూర్యాపేట లో మాత్రమే గెలిచామని.. పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడు తున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ ఓటమి కి అనేక కారణాలు ఉన్నాయి .. ఈ పార్లమెంటు సన్నాహక సమావేశాలు ఆరంభం మాత్రమేనని కేటీఆర్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్ష లు మొదలవుతాయన్నారు. అబద్దాల తో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. మనం ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు ..కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీ కి వస్తే ఇంకెలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. అధికారం లోకి వస్తామని కాంగ్రెస్ వాళు కూడా కలగన లేదు .అందుకే ఇష్టమొచ్చినట్టు హామీలు గుప్పించారని విమర్శలు ఇచ్చారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోనీది ..అయినా వదిలి పెట్టమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేనీదుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మిమామీస వీడాలి ..ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు ఇపుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని పిలుపునిచ్చారు. కోమటి రెడ్డి గత నవనీబర్ లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారని గుర్తు చేశారు.

# అసోంలో రాహుల్‌కు చేదు అనుభవం

(మొదటి పేజీ (తరువాయి)

చెప్పారు. అక్కడి కార్యక్రమాలు అన్నీ పూర్తైన తరువాత మధ్యాహ్నం 3 గంటలకు ప్రతి ఒక్కరినీ లోనికి అనుమతిస్తామని చెప్పుకొచ్చారు. అయితే.. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలకు మాత్రమే ఇవాళ ప్రాణప్రతిష్ట వేళ లోనికి అనుమతి ఉంటుందని ఒక ప్రకటన చేసినట్లు తెలిపింది ఆలయ కమిటీ. బటాద్రవ థాన్ ఆలయం 15వ శతాబ్దం నాటిది. అక్కడ అసోం సంఘసంస్కర్త శ్రీమంత శంకర్‌దేవ్ జన్మించినట్లు చెబుతారు. ఈ ఆలయ దర్శనం కోసం రాహుల్ గాంధీ ప్రయత్నించగా ఆదివారం సాయంత్రం వరకూ ఆలయ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెబుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు స్పష్టంగా ఉన్నందునే తనను అనుమతించడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ ఆరోపించారు. ఇదే నేపథ్యంలో అసోం సీఎం హిమంత బిస్వాశర్మ కీలక ప్రకటన చేశారు. అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న తరుణంలో యాత్ర దిశను మార్చుకోవల్సిందిగా రాహుల్ గాంధీకి సూచించారు. దీనిపై రాహుల్ స్పందించని కారణంగా ఈ ఘటన చోటు చేసుకోవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. రాహుల్ రూట్ మార్చుకోవాలని లేకుంటే ఉద్రిక్త వాతావరణం నెలకొనే పరిస్థితి ఉందని అలాంటి వాటికి కారణం కావొద్దని హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని రాహుల్ అభిప్రాయపడ్డారు. దీనికి బదులుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అయితే ఒకవైపు రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వేళ ఎలాంటి పరిస్థితులకు కారణమవుతుందో అని దేశ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

# జగదీశ్ రెడ్డి బండారం బయటపెడతాం

## - కోమటిరెడ్డి



. ఎన్ని జిమ్మిక్కులు చేసినా విజిలెన్స్ విచారణ, సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేపడతామన్నారు కోమటి రెడ్డి. వాటి నివేదిక తర్వాత జగదీష్ రెడ్డిని జైలుకు వెళ్లకుండా ఎవ్వరు ఆపలేరంటూ విమర్శించారు. కేసీఆర్ కుటుంబం తర్వాత జైలుకు పోయే రెండో వ్యక్తి జగదీశ్ రెడ్డే అని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆడించే జోకర్ జగదీష్ రెడ్డి అని ఘాటుగా స్పందించారు. మద్యనిషేధంలో అక్రమంగా మందు అమ్మి జైలుకు పోయిన జగదీష్ రెడ్డి మాట్లాడటం విడ్డురం అంటూ విమర్శలు గుప్పించారు. వేల కోట్ల ఆస్తులు ఫామ్ హౌస్‌లు ఎట్లొచ్చాయని నిలదీశారు. వీటన్నింటిపై తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. జగదీశ్ రెడ్డి మర్డర్ కేసులో నిందితుడని ఆరోపించారు.

# పదేళ్లలో పూలే ఇప్పుడే గుర్తుకు వచ్చారా


(మొదటి పేజీ (తరువాయి)


హైదరాబాద్,జనవరి22(ఆర్ఎన్ఎ): పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రతిష్టించాలన్నది యాదికి రాలేదా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. కవిత డిమాండ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన శైలిలో స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఎక్స్ వేదికగా కవితకు మంత్రి గట్టి కౌంటర్ ఇచ్చారు. మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలని కోరం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి రాలేదా అని నిలదీశారు. మహాత్మా జ్యోతిరావు పూలే తమకు సర్వదా స్మరణీయుడు అని చెప్పుకొచ్చారు. అణగారిన జీవితాల్లో వెలుగుల దారులు పంచిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీలో ప్రతిష్టించాలని మీరు కోరడం మరీ విడ్డూరం. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని మహాత్మా జ్యోతిరావు పూలేను మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనం. అణచివేతకు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే మా ప్రభుత్వానికి ఆదర్శం. ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ అని పెట్టుకున్నాం, ప్రజా పాలన అందిస్తున్నాం. మహాత్మా జ్యోతిరావు పూలే మాకు సర్వదా స్మరణీయుడు. బీసీలను వంచించిన మీరా బీసీల సంక్షేమం గురించి మాట్లాడేది?. మీ నియంతృత్వానికి ఎదురు తిరిగితే ఒక బీసీ మహిళ అని చూడకుండా జగిత్యాల మున్సిపల్ చైర్మన్‌ను ఏడిపించింది మీరు కాదా? బీసీ బిడ్డగా అడుగుతున్నా.. మీ నియోజకవర్గంలో ఎంతమంది బీసీలకు మీరు అధికారాలు ఇచ్చారు? బీసీ మంత్రిగా ఉన్నా.. నేను ఉద్యమకారుడినే.. అణగారిన వర్గాలకు అప్పన్ని, సబ్బండ కులాలకు సోదరుడిని. మంత్రిగా ఉండి బీసీల హక్కుల కోసం పోరాడతా. మీ పార్టీ

# మన రాముడు వచ్చేశాడు..

(మొదటి పేజీ (తరువాయి)

ప్రసంగాన్ని ప్రారంభించారు.వేలాది సంవత్సరాల తర్వాత కూడా రామప్రతిష్ఠ జరిగిన ఈరోజును ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. రాముని దివ్యాశీస్సులు ఈరోజు మనం అంతా చవిచూస్తున్నామని అన్నారు. శతాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ శ్రీరాముడు ఎట్టకేలకు మనముందుకు వచ్చారని అన్నారు. శతాబ్దాల సహనం, కృషి, త్యాగాల ఫలితమే ఈరోజు రాముడు తిరిగి వచ్చారని అన్నారు. దశాబ్దాల పాటు న్యాయపోరాటం జరిగిందని, న్యాయాన్ని గెలిపించిన భారతదేశ న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈరోజు రాముడికి క్షమాపణ చెప్పుకుంటున్నానని, మన ప్రయత్నాల్లో, త్యాగాల్లో ఎక్కడో లోపం జరిగి శతాబ్దాలుగా ఈరోజు కోసం నిరీక్షించాల్సి వచ్చిందని మోదీ అన్నారు. ఈరోజు అందరి కల సంపూర్ణమైందని, శ్రీరామచంద్రుడు అందర్నీ తప్పనిసరిగా క్షమిస్తారని తాను నమ్ముతున్నానని చెప్పారు. జనవరి 22వ తేదీన సూర్యుడు అత్యద్భుతమైన మెరుపులతో కాంతులు వెదజల్లారని, 2024 జనవరి 22వ తేదీ కేవలం క్యాలెండర్ మీద రాసిన రాత కాదని, సరికొత్త కాలచక్రానికి కేంద్రస్థానమని అన్నారు. రామ్‌లల్లా ఇంకెంతమాత్రం టెంట్‌లో కాలం గడపాల్సిన అవసరం లేదని, ఆయన భవ్యమైన రామాలయంలోనే కొలువుతీరుతారని చెప్పారు. రామాలయం జాతీయ ప్రజ్ఞకు సంకేతమని, విశ్వాసాలకు ప్రతీక అని, రాముడు దేశానికి పునాది అనిది, భారతదేశ ఆలోచనా విధానానికి, న్యాయానికి రాముడు ప్రతీక అని కొనియాడారు. దేశ కీర్తిపతాకం శ్రీరాముడని, రాముడిని గౌరవించుకుంటే ఆ ప్రభావం శతాబ్దాలు, వేలాది సంవత్సరాల పాటు ప్రజలపై ఉంటుందని అన్నారు. రామాలయ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ పేరుపేరునా ప్రధాని అభినందనలు తెలిపారు. దీనికి ముందు, అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపనతో యావద్దేశం పులకించింది. నభూతో నభవిష్యతి అనే రీతిలో నిర్వహించిన బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలతో ముగియడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఉపవాస దీక్షను విరమించారు.





ప్రధాన అర్చకుల నుంచి పవిత్ర తీర్ధాన్ని స్వీకరించి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయోధ్య రామాలయ జ్ఞాపికను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానికి బహూకరించారు. 'పవిత్రమైన అయోధ్యాపురికి శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఈ రోజు రామ భక్తులంతా

ఆనంద పరవశంలో ఉన్నారు. ఎన్నో బలిదానాలు, పోరాటాలు, త్యాగాల తర్వాత మన రాముడు మళ్లీ అయోధ్యకు వచ్చాడు. ఈ శుభ గడియల్లో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా. ఈ కార్యం ఆలస్యమైనందుకు క్షమించమని రాముడిని వేడుకుంటున్నా. కొన్ని వందల ఏళ్ల తర్వాత కూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారు. ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారు. స్వాతంత్ర్యం వచ్చాక కూడా దశాబ్దాల పాటు న్యాయపోరాటం చేశాం. ఇన్నేళ్లకు మన స్వప్నం సాకారమైంది. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఘట్టంలో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ రోజు దేశమంతా దీపావళి జరుపు కుంటోంది. ఈ రాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని మోదీ పిలుపునిచ్చారు. రామాలయ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని, కానీ, చివరకు న్యాయమే గెలిచించిందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. 'ఈ శుభ గడియల కోసం 11 రోజుల దీక్ష వహించా. రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించా. ఏపీలోని లేపాక్షి ఆలయం, తమిళనాడులోని రామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నా. సాగర్ నుంచి సరయూ వరకు రామనామం జపించా. ఈ క్షణం దేశ ప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనం. ఇది మన విజయానికే కాదు.. వినయానికి కూడా సూచిక. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్థం చేసుకోలేకపోయారు. రామనామం ఈ దేశ ప్రజల కణకణంలో నిండి ఉంది. మన దేశ సంస్కృతి కట్టుబాట్లకు రాముడే మూలం. ఆయన ఆదర్శం, విలువలు, క్రమశిక్షణ మనకు శిరోధార్యం. ఇది విగ్రహ ప్రాణ ప్రతిష్ఠే కాదు.. మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ఠ. రాముడు వివాదం కాదు సమాధానం. రాముడు అగ్ని కాదు.. వెలుగు. రాముడే భారత్ ఆధారం. ఆయనే భారత్ విధానం. రాముడే నిత్యం.. ఆయనే నిరంతరం. రాముడే విశ్వం.. ఆయనే విశ్వాత్మ' అని మోదీ కొనియాడారు. త్రేతా యుగంలో ప్రజలు రాముడు 14 ఏళ్ళు ఎదురు చూస్తే.. అయోధ్య వాసులు 500 ఏళ్ల నుంచి ఈ సమయం కోసం ఎదురు చూశారని అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం అయోధ్యలో జరిగిన సభలో మోదీ తెలిపారు. వెయ్యేళ్ల తరువాత కూడా ఈ రోజును గుర్తుంచుకుంటారు..సరయూ నదికి... అయోధ్యపురికి నాప్రణామాలు.. రాముడు ఉన్న చోట హనుమంతుడు ఉంటాడు. ఎన్నో ఏళ్లు.. పోరాటాలు.. బలిదానాల తరువాత అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. అనుకున్న చోటే రామాలయం నిర్మించాం. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత ఈ అద్భుత ఘట్టం సాకారమైంది. ఈ ఆనందాన్ని నేను మాటల్లో వర్ణించలేను. ఈ క్షణం కోసం దేశమంతా ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసింది. ప్రాణప్రతిష్ఠతో దేశమంతా రామమయంగా మారింది. త్రేతాయుగంలో ఉన్నట్లుగా అనిపిస్తోంది. అయోధ్య ప్రపంచ సాంస్కృతిక రాజధానిగా వర్ధిల్లుతుంది. మోదీ దూరదృష్టి, అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైంది. అయోధ్యకు పూర్వవైభవం తెచ్చేందుకు రూ. వందల కోట్లు కేటాయించారు. రాముడు మనకు ఓర్పు బోధించారు. ఈ ప్రాణప్రతిష్ఠ వేడుకను తిలకించిన ఈ తరం ఎంతో అదృష్టవంతులు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ రామరాజ్యాన్ని సాకారం చేస్తుంది. ఇందులో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు' అని సీఎం ఆనందం వ్యక్తం చేశారు.

# బాలరాముడి సేవలో తరలించిన ప్రముఖులు

అయోధ్య,జనవరి22 అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా కొనసాగింది. 'జై శ్రీరామ్' నినాదాలతో అక్కడి వీధులన్నీ మార్మోగాయి. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు రామమందిరం వద్దకు చేరుకుని స్వామిని దర్శించున్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని కోట్ల హృదయాలు అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కోసం ఎదురు చూశాయి. అలాంటి అద్భుత ఘట్టం సోమవారం ఆవిష్కృతమైంది. మధ్యాహ్నం 12:38 గంటలకు అభిజిత్ లగ్నంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలందరి తరపున ప్రతినిధిగా నిలిచి ఈ మహత్తర కార్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు సినీ, రాజకీయ, పారిశ్రామిక వేత్తలు తరలివచ్చారు. 500 ఏళ్ల నాటి కల సాకారమైందంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి, రామ్‌దేవ్ బాబు తదితరులు హాజరయ్యారు. తెదేపా అధినేత చంద్రబాబు, ప్రముఖ సినీ, క్రీడా ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి, రామ్‌చరణ్, పీటీ ఉష, అమితాబ్‌బచ్చన్, అనిల్‌కుంబ్లే, జాకీ ష్రాఫ్, రామ్‌దేవ్ బాబా తదితరులు వచ్చారు. ఇదొక అత్యద్భుతమైన అనుభవం. దేశ ప్రజలు గర్వపడే రోజు ఇదని నటుడు చిరంజీవి అన్నారు. విశ్వాసం, పవిత్రత నడుమ అయోధ్యలోని రామ మందిరాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. ఐక్యత, ఆధ్యాత్మికతకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. ఇదొక చారిత్రక ఘట్టం. దీనికి సాక్షిగా నిలిచినందుకు గర్వంగా ఉందని మహేశ్‌బాబు అన్నారు.

## దీపకాంతుల్లో వెలుగుల్లో అయోధ్య

అయోధ్య,జనవరి22 అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం దీపకాంతులతో వెలగింది. సరయూ తీరంలో వేలాది దీపాలను వెలగించారు. ప్రధాని మోడీ పిలుపుతో అయోధ్య సరయూ తీరం వెంట ప్రజలు తండోపతండాలుగా వచ్చి వెలిగించారు. ఈ కార్యక్రమానికి దేశ నలుమూలల నుంచి అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ఈ మహత్తర ఘట్టం గురించి ప్రధాని మోదీ ప్రసంగించారు. అయోధ్యలో బాల రాముడిని ప్రతిష్ఠించుకున్న సందర్భంగా సాయంత్రం దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ రామ జ్యోతిని వెలిగించాలని పౌరులకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా నరేంద్ర మోదీ ఢిల్లీలోని తన నివాసంలో బలరాముని విగ్రహాన్ని ఏర్పాటు చేసి దీపారాధన చేశారు. అలాగే సరయూ నది తీరంలో కొలువైన బాల రాముని ఆలయంలో దీపాలను వెలిగించారు. అయోధ్యలో ఎటుచూసినా రామనామ సంకీర్తనలు.. ఆధ్యాత్మిక కోలాహలమే కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రతి ఇంటా ధర్మజ్యోతి వెలిగించాలన్నారు. అయోధ్యా నగరం ఒక వైపు విద్యుత్ కాంతులు, మరోవైపు దీపాలంకరణ మధ్య మిరిమిట్లుగొలుపుతోంది. ఈ కార్యక్రమంలో దీపాలు వెలిగించేందుకు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని తవ్వకాలు చేయడం నేరం

- ఇంతకుముందు రెండు జెసిబిలు అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ప్రస్తుతం మరో జెసిబి పట్టుకున్న ఎస్సై ప్రవీణ్ కుమార్



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ సోమవారం మరో జెసిబిని అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల గత మూడు రోజుల క్రితం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు చేస్తున్నారని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆకేరు వాగులో తవ్వకాలు చేస్తున్న 2 జెసిబి మిషనరీలు అదుపులోకి తీసుకుని నిర్వాహకులపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమార్కులని పోలీసు అధికారులు హెచ్చరించినప్పటికీ ఫలితం లేకపోయింది. మరోసారి తవ్వకాలు ప్రారంభించి, గ్రామంలో అక్రమార్కుల తీరు మారడం లేదని మరోసారి నిరూపించుకున్నారు. పోలీసుల ఆదేశాలను అతిక్రమించి, మళ్లీ తవ్వకాలు చేస్తున్నారని, ఆ గ్రామం నుంచి పోలీసులకు అందిన సమాచారం మేరకు మరోసారి సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు తవ్వకాలు చేస్తున్న మరొక జెసిబి మిషనరీ అదుపులోకి తీసుకుని, బొల్లం రాజేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఇప్పటికైనా అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని ఇసుకాసురులను హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే, వేంనరేందర్ రెడ్డిని కలిసిన ఝాన్సీ రెడ్డి



పాలకుర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే వేంనరేందర్ రెడ్డిని సోమవారం పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవహారాల సలహాదారుగా నియమాకమైన సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. వారి వెంట పాలకుర్తి నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో నిరంతర దర్శనాలు



వేములవాడ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో దర్శనం నిరంతరం కొనసాగనుందని సోమవారం దేవాలయ నిర్వాహకులు ప్రకటన విడుదల చేశారు. వేములవాడ రాజన్న సన్నిధికి క్రమంగా సమ్మక్క సారలమ్మ భక్తుల రద్దీ పెరుగుతున్న కారణంగా రాజన్న దేవాలయ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 21, 28, ఫిబ్రవరి 4, 11, 18వ తేదీ ఆదివారాల్లో రాత్రి నుంచి తెల్లవార్లు వేములవాడ రాజన్న ఆలయం తెరిచి ఉంటుందని తెలిపారు.

కోడె మొక్కుబడి, దర్శనాలు యేదావిధిగాకొనసాగనున్నాయని తెలిపారు. ఇట్టి విషయాలను భక్తులు గమనించాలని, ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. భక్తులకు నిరంతరం దర్శనం కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల క్యాండిల్ నిరసన

- రహదారిపై ర్యాలీ ప్రదర్శన
- మద్దతు తెలిపిన వరంగల్ పశ్చిమ ప్రజలు




హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: టీపీసీసీ ఆదేశాల మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్రని అడ్డుకున్న కారణంగా హనుమకొండ నగరంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ భాగస్వామ్యం వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పబ్లిక్ గార్డెన్ లోని గాంధీ విగ్రహం వరకు క్యాండిల్ నిరసన కార్యక్రమం రహదారిపై ర్యాలీగా ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జొడో న్యాయ యాత్రతో ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిస్తున్న ఆధార అభిమానాలను గ్రహించిన బిజెపి పార్టీ వాళ్లు బెంబేలెత్తుతున్నారని అన్నారు. అందుకు నిదర్శనంగా అస్సాంలోని సోనిత్ పూర్ జిల్లాలో న్యాయ యాత్రను అడ్డుకునేందుకు సాహసించారని తెలిపారు. ప్రజా ఆదరణ పెరుగుతున్నందుకు ఓర్వలేని తత్వంతో న్యాయయాత్రను అడ్డుకోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వరంగల్ పశ్చిమ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పెద్దపల్లి జిల్లా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం 2024 డైరీ, క్యాలెండర్ సోమవారం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, రాష్ట్ర సహ అధ్యక్షులు కాంతారావు, జిల్లా అధ్యక్షులు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి నాగార్జున, కోశాధికారి ఉమాపతి, ఏడీఏ శ్రీనాథ్, పెద్దపల్లి వ్యవసాయ అధికారులు ప్రమోద్, మోహన్, రాంబాబు, అలివేణి, ప్రత్యూష, అనిత, శ్రీకాంత్, డేవిడ్, రాజు పాల్గొన్నారు.

# పరిశోధన, అధ్యయనం తర్వాతే ఆభరణాల తయారీ



అయోధ్య: రామ్‌లల్లా విగ్రహానికి అలంకరించిన ఆభరణాల వెనుక పెద్ద కథే ఉంది. ఎంతో పరిశోధన చేశాక, అధ్యయనం జరిపి మరీ వాటిని తయారు చేయించారు. ఆధ్యాత్మ రామాయణం, వాల్మీకి రామాయణం, రామచరిత మానస్, అలవందర్ స్తోత్రాలను పరిగణనలోకి తీసుకుని ఈ ఆభరణాలను తయారు చేయించినట్లు ఆలయ ట్రస్టు వెల్లడించింది. లఖ్‌నవూలోని అంకుర్ ఆనంద్‌కు చెందిన హర్‌సాహైమల్ షియాంలాల్ జ్వెలర్స్ ఆభరణాలను డిజైన్ చేసింది. రామ్‌లల్లాను బనారసీ వస్త్రంతో అలంకరించారు. పసుపు పచ్చ పంచెతోపాటు ఎరుపు రంగు అంగవస్త్రం ధరింపజేశారు. అంగవస్త్రాలను బంగారు వర్ణపు జరీతో తయారు చేశారు. దానిపై శంఖం, పద్మం, చక్రం, మయూర్‌లను చిత్రించారు. ఈ వస్త్రాలను దిల్లీకి చెందిన డిజైనర్ మనీశ్ త్రిపాఠి రూపొందించారు. ఆయన అయోధ్యలో ఉండి స్వయంగా తయారు చేశారు.

రూ.11 కోట్ల కిరీటం

సూరత్: అయోధ్య రామ్‌లల్లా విగ్రహానికి అమర్చిన బంగారు కిరీటం విలువ రూ.11 కోట్లు. సూరత్‌కు చెందిన పారిశ్రామికవేత్త, గ్రీన్‌ల్యాబ్ డైమండ్స్ అధినేత ముకేశ్ పటేల్ ఈ కిరీటాన్ని కానుకగా అందజేశారు. 6 కేజీల బరువున్న ఈ కిరీటంలో అత్యంత విలువైన రాళ్లను పొదిగారు. 4.5 కేజీల బంగారంతోపాటు చిన్నా పెద్దా వజ్రాలు, కెంపులు, ముత్యాలు, నీలమణులతో తయారుచేశారు. సూరత్‌కే చెందిన కుషాల్‌దాస్ జ్వెలర్స్ యజమాని దీపక్ చోక్సీ.. ఒక్కోటి 3 కేజీల బరువున్న వెండి రామ మందిర నమూనాలను అందజేశారు.

# ప్రారంభమైన కొమరవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



సిద్దిపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. సోమవారం దేవాలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. 21వ తేదీ ఆదివారం మొదలై 8 ఆదివారాల పాటు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో జాతరకు సంబంధిత ఏర్పాట్లు

పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన భక్తులు భారీగా తరలివస్తున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గదులు దొరకలేని పరిస్థితి నెలకొంది. దీంతో కొందరు భక్తులు వచ్చిన వాహనాల్లోనే సేదతీరుతున్నారు. మరికొందరు ఖాళీ ప్రదేశాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకుని స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రతీ ఆదివారం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. తిరిగి సోమవారం పెద్ద పట్నం, అగ్ని గుండాల కార్యక్రమాల్లో భక్తులు పాల్గొంటారు.

సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆధ్వర్యంలో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ తోటబావి సమీపంలో ఎడమవైపు ఉన్న కాంపౌండ్ వాల్ ప్రదేశంలో వీఐపీ పార్కింగ్ సిద్దిపేట, చేర్యాల కిష్టంపేట, కొమురవెల్లి కమాన్ నుంచి వచ్చే వాహనదారులకు బస్టాండ్ పక్కన పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ కొండపోచమ్మ టెంపుల్ ఐనాపూర్ నుంచి వచ్చేవారికి కొమురవెల్లి పెట్రోల్ పంపు వెనుక ఖాళీ ప్రదేశంలో వాహనాలకు పార్కింగ్ అవకాశం కల్పించారు.

# వార్తలు రాస్తే కేసులు పెట్టడం సరికాదు

- వరంగల్ మేయర్ ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలి

వరంగల్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తిపై పెట్టిన అక్రమ కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలని సోమవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శులు బొల్లారపు సదయ్య, బొళ్ల అమర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం వచ్చిన సమాచారాన్ని వార్తలుగా మలిచే జర్నలిస్టులను ప్రజాప్రతినిధులు బెదిరింపులకు గురిచేయటం తగదని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు హితువు పలికారు. ఉన్నత హోదాల్లో ఉన్నవారిపై కూడా ఆధారాలుంటే వార్తలు రాసే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు. కనీసం ఈ వాస్తవాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సమాజం సహించబోదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చున్నారు. వార్తా ప్రచురణలపై ఏమైనా అభ్యంతరాలుంటే వివరణ ఇవ్వాల్సిందన్నారు. లేదా సంప్రదింపుల ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చాన్నారు. అలా కాకుండా తమకు వ్యతిరేక వార్తలు రాస్తే కేసులు పెడతామన్న ధోరణి ప్రజాప్రతినిధులుగా వారికి సరికాదన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న జర్నలిస్టులపై ఫిర్యాదులు చేయటం మంచి కాదని సూచించారు. 24 గంటల్లోగా జర్నలిస్ట్ కేశవమూర్తిపై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణి ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. లేకుంటే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

# వ్యక్తిగత వ్యాపారాలతో ప్రతీ ఒక్కరూ అభివృద్ధి చెందాలి

- గోల్డ్ షాపును ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వ్యక్తిగత వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ప్రతీ ఒక్కరూ అభివృద్ధి చెందాలని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ చౌరస్తాలోని రవి బుక్ స్టాల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన 1 గ్రామ్ గోల్డ్ షాపును ప్రారంభించారు. వారి వెంట గ్రేటర్ వరంగల్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు వేముల నాగరాజు, డివిజన్ అద్యక్షులు టి. మనోహర్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డాన్ శ్యామ్, కొండా నాగరాజు, నలుబొల సతీశ్, సంసాని వంశీ కృష్ణ తదితరులు ఉన్నారు.

జర్నలిస్ట్ వార్త

# అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతం

అయోధ్య,జనవరి22(ఆర్ఎన్ఎ): అదిగదిగో అయోధ్యాపురి.. రఘుకుల తిలకుడు ఏలిన నగరం.. జగదభిరాముడి జన్మస్థలం.. భవ్య మందిరంలో దివ్య తేజస్సుతో బాలరాముడు కొలువుదీరడంతో.. యావత్ భారతం..పులకించి పోయింది. ప్రపంచం యావత్తూ వీక్షించి తరించింది. శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ పూజలో భాగంగా రామయ్యకు హారతి పట్టారు ప్రధాని నరేంద్ర మోదీ. 500 ఏళ్ల తరువాత శ్రీరామచంద్రుడు అయోధ్య ఆలయంలో కొలువుదీరారు. బాల రాముడి రూపంలో వజ్ర వైఢూర్యాలతో నిండు అలంకరణలో సుందర రూపుడై నిల్చుని ఉన్నారు. నిండు అలంకరణలో బాల రాముడిని చూసేందుకు రెండు కళ్లు సరిపోవు. సుందర రూపుతో, చిరు దరహాసం చిందిస్తూ మనోహరంగా ఆ శ్రీరామచంద్రుడు నిలుచుని ఉన్నారు. మనోహర రూపంతో కొలువుతీరిన రాములో పాదాల చెంత పద్మాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో అయోధ్యలో అద్భుత ఘట్టం అవిష్కృతమైంది. బాలరాముడి ప్రాణప్రతిష్ఠాపన చేశారు. అభిజిత్ ముహూర్తంలో వేద పండితులు బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠాపన చేశారు. అయోధ్య లో వందల ఏళ్ల నాటి కలను సాకారం చేస్తూ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రామాలయ ప్రారంభోత్సవం అంబరాన్నంటింది. నవనిర్మిత రామ మందిరంలో నీలమేఘశ్యాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన ఆ మహోన్నత ఘట్టాన్ని వీక్షించి భక్తజనం తమ అంతరంగంలో ఆత్మారాముడిని కొలుచుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రాణప్రతిష్ఠ క్రతువు ప్రారంభమైంది. ప్రధాని మోదీ స్వామివారికి పట్టువస్త్రాలు, వెండి ఛత్రం సమర్పించారు. రామ్‌లల్లా విగ్రహం వద్ద పూజలు చేశారు. 12.29 నిమిషాలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. అయోధ్య బాలరాముడి దర్శనంతో భారతావని పులకించిపోయింది. ఎడమచేతిలో విల్లు, కుడిచేతిలో బాణంతో స్వర్ణాభరణాలు ధరించి చిరు దరహాసం, ప్రసన్న వదనంతో బాలరాముడు దర్శనమిచ్చారు. ప్రాణప్రతిష్ఠ సమయంలో గగనవీధుల నుంచి ఆలయంపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. ఈ క్రతువుల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్, యూపీ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రాణప్రతిష్ఠకు ముందు పుజాసామాగ్రితో ఆలయంలోకి ప్రవేశిస్తోన్న వీడియోను మోదీ షేర్ చేశారు. 'ఈ దివ్యవేడుకలో భాగమైనందుకు నాకు అంతులేని ఆనందంగా ఉంది' అని ఉద్వేగానికి గురయ్యారు. ఇకపోతేరామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

నగరం మొత్తం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఎటు చూసినా రామనామ స్మరణతో మార్మోగింది. నగరమంతా రామ్ లీల, భగవద్గీత కథలు, భజనలు, సాంస్కృతిక కార్యక్ర˘మా లను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ మహత్కార్యానికి దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామిజీలు కలిపి దాదాపు 7 వేల మంది విచ్చేశారు. రాజకీయ, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు ప్రాణప్రతిష్ఠ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించి పులకించిపోయారు.

యావత్ భారతదేశం మొత్తం నేడు రామనామ స్మరణతో మార్మోగింది. వందల ఏళ్లనాటి కోట్లాది మంది

హిందువుల కల నెరవేర సమయం ఆసన్నమైన తరుణంలో ప్రజలంతా భక్తిభావంతో ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రపంచం నలు మూలల ఉన్న భారతీయవులు, హిందువులు ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఆవిష్కృతం కావడంతో పులకరించిపోయారు. బాల రామయ్య ప్రాణ ప్రతిష్ట జరుగుతోన్న శుభ తరుణాన్ని పురస్కరించుకొని దేశమంతా రామ నామంతో మార్మోగింది. జగభిరాముడిని కొలువు తీర్చేందుకు అయోధ్య ముస్తాబైంది. ఆలయంలో ప్రతి మూల, దీపాలు, పూలతో సర్వాంగసుందరంగా అలంకరించబడ్డాయి. యోధ్య వేడుకల్లో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి సినీ, రాజకీయ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు అయోధ్య బాట పడుతున్నారు. ఈ మహోన్నత క్రతువు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా ప్రధాని మోదీకి ఓ లేఖను రాశారు. అయోధ్య రామ మందిరంలో రాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట జరగనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఈ లేఖను రాశారు. లేఖను ప్రముఖ సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఖాతాలో పోస్ట్ చేశారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పండగ వాతావరణం కొలకొందని, ఇది భారతదేశం ఆత్మను ప్రతిబింభిస్తుందని లేఖలో పేర్కొన్నారు.

## నేడు ఉరవకొండలో సిఎం జగన్ పర్యటన

ద్వాక్రా మహిళల ఖాతాల్లో నగదు జమ
సిఎం రాక సందర్భంగా భారీగా బందోబస్తు

అనంతపురం,జనవరి22 ఏపీలో డ్వాక్రా మహిళలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి శుభవార్త అందించారు. వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొని డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేయనున్నారు. సీఎం వైఎస్ జగన్ మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండలో పర్యటించనున్నారు. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించి.. కంప్యూటర్ బటన్ నొక్కి డ్వాక్రా సంఘాల నగదు జమ చేయనున్నారు. ప్రభుత్వం ఇదివరకే వైఎస్సార్ ఆసరా కింద మూడు విడతల్లో రూ.19,175.97 కోట్లు డ్వాక్రా మహిళలకు అందించింది. నాలుగో విడత కిందట రూ.6,394.83 కోట్ల మొత్తాన్ని 78 లక్షల మంది ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లబ్దిదారుల జాబితాపై ఏమైనా సందేహాలు ఉన్నవారు హెల్ప్‌లైన్ నంబర్ 0863-2347302 కు కాల్ చేయవచ్చు. సీఎం వైఎస్ జగన్ జనవరి 23వ తేదీన ఉదయం 9 గంటలకు గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి 9.45 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు పుట్టపర్తి ఎయిర్ పోర్టు నుంచి జగన్ హెలికాప్టర్‌లో బయల్దేరి 10.30 గంటలకు ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అనంతరం 10.30 నుంచి 10.40 గంటల వరకు ప్రజాప్రతిధుల తో సీఎం జగన్ మాట్లాడతారు. అక్కడి నుంచి బహిరంగ సభావేదిక వద్దకు వెళ్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.35 గంటల వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నారు. స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా సంఘాల) మహిళలతో సీఎం జగన్ మాట్లాడి వారి వివరాలు తెలుసుకుంటారు. అనంతరం కార్యక్రమంలో సీఎం జగన్ ప్రసంగిస్తారు. తరువాత వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కింద డ్వాక్రా సంఘాల ఖాతాల్లో ఆయన నగదు జమ చేస్తారు. కార్యక్రమం పూర్తయ్యాక జగన్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలతో చర్చిస్తారు

## విధుల్లో చేరనిఅంగన్వాడీలపై ఏపీ ప్రభుత్వం చర్యలు..

### టెర్మినేషన్ ఆర్డర్లు సిద్ధం!



గుంటూరు: తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత 42 రోజులుగా సమ్మె చేస్తోన్న అంగన్వాడీలు, హెల్పర్లపై ఏపీ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సోమవారం ఉదయం 9.30 గంటలలోపు విధుల్లో చేరని వారిని తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు గుంటూరు జిల్లాలో విధులకు హాజరుకాని 1,734 మంది, పల్నాడు జిల్లాలో 1,358 మందిని తొలగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు టెర్మినేషన్ ఆర్డర్లను జారీ చేశారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 1,299 మంది అంగన్వాడీ కార్యకర్తలు, 1,253 మంది హెల్పర్లు తిరిగి విధుల్లో చేరినట్లు కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 12వ తేదీ నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విధుల్లో చేరని వారిపై కలెక్టర్లు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80వేల మందికిపైగా సిబ్బందిని తొలగిస్తూ టెర్మినేషన్ ఆర్డర్లను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సిబ్బంది తొలగింపుతో ఖాళీ అయిన కేంద్రాల్లో అంగన్వాడీల భర్తీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. రెండు మూడు రోజుల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలున్నాయి.

## అయోధ్యకు పారిశ్రామికవేత్తల రాక

అయోధ్య,జనవరి22: అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు తరలివచ్చారు. కార్యక్రమానికి శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ఆహ్వానాలు అందజేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇందులో పారిశ్రామికవేత్తలు సైతం ఉన్నారు. సోమవారం జరిగిన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు మెరిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ, ఆయన సతీమణి నీతా అంబానీ, ఆకాశ్ అంబానీ, అతని భార్య శ్లోకా మెహతా అంబానీ, అనిల్ అంబానీ సైతం హాజరయ్యారు. ముకేశ్ అంబానీ కూతురు ఇషా అంబానీ ఆమె భర్త ఆనంద్ పిరమల్‌తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇషా మాట్లాడుతూ తమకు అత్యంత పవిత్రమైన రోజుల్లో ఇది ఒకటి అని, అయోధ్యకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బిర్లా గ్రూప్‌నకు చెందిన కుమార్ మంగళం బిర్లాతో పాటు అనన్య బిర్లా సైతం వేడుకకు హాజరయ్యారు. వేదాంత గ్రూపునకు చెందిన అనిల్ అగర్వాల్, రేమండ్ గ్రూప్ అధినేత అనిల్ సింఘానియా, భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్ రామమందిరం రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠలో పాల్గొన్నారు.

## రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ..

### తెలియకుండానే కన్నీళ్లు వచ్చేశాయి: పవన్ కల్యాణ్

అయోధ్య, అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు సినీ, రాజకీయ, పారిశ్రామిక వేత్తలు తరలివచ్చారు.500 ఏళ్ల నాటి కల సాకారమైందంటూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం పవన్‌కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. "ఇది నాకెంతో ఉద్వేగభరితమైన రోజు. ప్రాణప్రతిష్ఠ సమయంలో తెలియకుండానే కన్నీళు వచ్చేశాయి. ఎన్నో ఏళ్ల కల నెరవేరిన క్షణాలివి. ఇది భారత్‌ను మరింత ఏకం చేస్తుంది. రానున్న రోజుల్లో ఇక్కడికి వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నా. అయోధ్య కోసం ఏదైనా చేయాలని ఉంది. భవిష్యత్తులో ఆ దిశగా ప్రయత్నిస్తా" అని అన్నారు.'విశ్వాసం, పవిత్రత నడుమ అయోధ్యలోని రామ మందిరాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. ఐక్యత, ఆధ్యాత్మికతకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. ఇదొక చారిత్రక ఘట్టం. దీనికి సాక్షిగా నిలిచినందుకు గర్వంగా ఉంది" – మహేశ్‌బాబు"రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ చారిత్రక ఘట్టం. ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. సుందరమైన ఈ దేవాలయాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలి" – ఆయుష్మాన్ ఖురానా"శ్రీరాముడి ఆశీస్సులు తీసుకునేందుకు వచ్చాను. అద్భుతమైన అనుభూతి కలిగింది. జీవితంలో ఒకసారి మాత్రమే ఇలాంటి అవకాశం వస్తుంది.

## ఈ భూమ్మీద నా అంత అదృష్టవంతుడు లేడు

### రామ్‌లల్లా విగ్రహ శిల్పి అరుణ్‌యోగిరాజ్



అయోధ్య,జనవరి22: ఈ భూమ్మీద తన కంటే అదృష్టవంతులు ఎవరూలేరని రామ్‌లల్లా విగ్రహ రూపకర్త అరుణ్ యోగిరాజ్ అమితానందం వ్యక్తం చేశారు. ఈ మైసూరు శిల్పి తయారుచేసిన విగ్రహాన్ని అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ఎంపిక చేయగా.. అది ఈ రోజు ఆలయంలో కొలువుతీరింది. 'ఈ క్షణం ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే అనే భావన కలుగుతోంది. నా పూర్వీకులు, కుటుంబ సభ్యులు, రామ్‌లల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతో ఉంటాయి. ఒక్కోసారి ఇదంతా కలలా అనిపిస్తుంది' అని మీడియా ఎదుట ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ముగ్గురు శిల్పులు వేర్వేరు శిలలతో రాముడి శిల్పాలను చెక్కగా అందులో ఒక్క విగ్రహాన్ని గర్భగుడికోసం ఎంపిక చేశారు. అది యోగిరాజ్ చెక్కినది. మిగిలినవాటిని కూడా ఆలయంలోనే ఇతర ప్రాంతాల్లో ఉంచుతారు. రామ్‌లల్లా అని భక్తులు పిలుచుకునే ఈ చిన్నారి రాముడి విగ్రహాన్ని 51 అంగుళాల ఎత్తుతో ఆకర్షణీయమైన కృష్ణశిలతో తీర్చిదిద్దారు. శ్రీరామనవమి రోజున సూర్యకిరణాలు రాముడిపై ప్రసరించే విధంగా ఈ విగ్రహం ఎత్తును నిర్ణయించారు. ఈ రోజు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ ప్రాణప్రతిష్ఠ క్రతువు పూర్తయింది.

## బాలరాముడికి కలువలతో మోడీ పూజలు


### పృత్రేకంగా తెప్పించి సమర్పణ



అయోధ్య,జనవరి22 దేశవ్యాప్తంగా రామనామం మార్మోగింది. అందరి చూపూ అయోధ్య వైపే. గర్భగుడిలో కొలువుతీరిన బాలరాముడిని చూసి భక్తులు పులకరించిపోయారు. 500 ఏళ్ల ఎదురు చూపులకు తెరపడిందన్న ఉద్విగ్న క్షణాల మధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక వైభవంగా పూర్యింది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ముగిసింది. సరిగ్గా మధ్యాహ్నం కాలంలో ఈ క్రతువు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ ఘట్టం పూర్తైంది. ఆలయం వెలుపల ఏర్పాటు చేసిన స్క్రీన్స్‌లో ప్రాణ ప్రతిష్ఠ తంతుని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రధాని మోదీతో పాటు 14 జంటలు ఈ క్రతువులో పాల్గొన్నాయి. ఈ ముహూర్తాన ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతా జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిపోయింది. అయితే పూజ సమయంలో మోదీ...శ్రీరాముడికి కలువ పూలతో పూజ చేశారు. పూజకు ఎన్నో పూలు ఉపయోగిస్తాం..కానీ...కలువ పూలు మరింత ప్రత్యేకం హిందువులు కలువపూవును పరమ పవిత్రంగా భావిస్తారు. ఈ పువ్వు స్వచ్ఛత, జ్ఞానం, ఆధ్యాత్మిక వృద్ధిని సూచిస్తుంది. బురద నీటి నుండి ఉద్భవించే ఈ పూలు ఆధ్యాత్మిక జ్ఞానోదయం, అంతః సౌందర్యం అభివృద్ధి చెందడానికి సూచనగా భావిస్తారు. కలువ పూలతో పూజ చేస్తే కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని, చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తవుతాయని చెబుతారు. హిందూధర్మంలో కలువ పువ్వుకు అపారమైన ప్రాముఖ్యత ఉంది.

## కఠిన దీక్షను విరమించిన మోడీ

### ప్రాణప్రతిష్ట ముగియడంతో చరణామృత్ సేవనం



అయోధ్య,జనవరి22 అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ తన ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11 రోజుల నుంచి ఆయన ఉపవాస నియమాలను పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోదీకి 'చరణామృత్' ను తాగించారు. అనంతరం ప్రత్యేక అనుష్ఠానం పాటించినందుకు ఆయన్ను అభినందించారు. తాను 11 రోజుల పాటు ప్రత్యేక అనుష్ఠానం పాటించనున్నట్లు ప్రధాని మోదీ జనవరి 12వ తేదీన ప్రకటించారు. ఈ మేరకు ఆయన యూట్యూబ్ ఛానల్‌లో సందేశాన్ని పోస్టు చేశారు. అయోధ్యలో చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. 'రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించే అదృష్టం దేవుడు నాకిచ్చాడు. దీనిని దృష్టిలో పెట్టుకొనే నేటి నుంచి ప్రత్యేక అనుష్ఠానం పాటిస్తున్నా' అని నాడు పేర్కొన్నారు. ఇందులోభాగంగా కేవలం దుప్పటి మాత్రమే వేసుకొని నేలపై నిద్రించారు. కొబ్బ రినీళ్లు మాత్రమే తాగారు. అనుష్ఠానంలో భాగంగా పాటించే నియమాల మేరకు సూర్యోదయానికి ముందే నిద్ర లేవటం, యోగా.. ధ్యానం చేయటం వంటివి ఆచరించారు. ప్రాణ ప్రతిష్ఠ పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 11 రోజుల అనుష్ఠాన దీక్షని విరమించారు. గోవింద్ దేవ్ గిరి మహరాజ్ చేతుల మీదుగా ఆయన తీర్థం తీసుకున్నారు. దీన్ని చరణామృత్‌గా పిలుస్తారు. పాలతో తయారు చేసిన ఈ తీర్థాన్ని పూజాక్రతువులో వినియోగిస్తారు. ఇదే తీర్థాన్ని ప్రధాని మోదీకి ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సమయంలో ప్రధాని మోదీపై ఆయన ప్రశంసలు కురిపించారు. కొంత మంది ఆధ్యాత్మిక గురువుల ఉపదేశం మేరకు ఈ మంత్రాన్ని ఆయన రోజూ జపించారు. ఇలాంటి దీక్ష చేసే సమయంలో ఈ మంత్రాన్ని జపించడం చాలా ముఖ్యమని, అది ఎంతో శక్తిమంతమైనదనీ తెలుస్తోంది. కొన్ని పవిత్ర గ్రంథాలనూ పఠించారు. కొన్ని కఠినమైన నిబంధనలు పాటించారు. చాలా నిష్ఠగా ఉన్నారు. నేలపైనే నిద్రించారు. రోజూ గోపూజ చేయడంతో పాటు దానాలు చేశారు. ముఖ్యంగా అన్నదానం, వస్త్రదానం చేశారు. షెడ్యూల్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఈ నిష్ఠను కచ్చితంగా అనుసరిస్తానని ప్రధాని మోదీ తన సన్నిహితులతో చెప్పారు.

## అమెరికాలో మూడేళ్లలో జరిగే లావాదేవీలు.. భారత్‌లో ఒక నెలలోనే!: జైశంకర్



లాగోస్: నగదు రహిత చెల్లింపుల్లో అమెరికాను భారత్ అధిగమించిందని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. మన దేశంలో ఒక నెలలో చేసిన డిజిటల్ చెల్లింపులు అమెరికాలో మూడేళ్లలో జరుగుతాయని తెలిపారు.నైజీరియా పర్యటనలో ఉన్న ఆయన అక్కడి ప్రవాస భారతీయులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఆర్థిక వ్యవస్థ, కరోనా వ్యాక్సిన్ తయారీ, సరఫరా గురించి మాట్లాడారు.'ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో భారతీయుల జీవన విధానం సులభంగా మారింది. దేశంలో అతి తక్కువ మంది నగదు చెల్లింపులు చేస్తున్నారు. భారత్‌లో ఒక నెలలో జరిగిన నగదు రహిత చెల్లింపులు.. అమెరికాలో మూడేళ్లలో జరుగుతున్నాయి. ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా వేగంగా ఎదుగుతున్నాం. దేశంలో రవాణా, మౌలిక సదుపాయాలు మెరుగవుతున్నాయి. కరోనా సమయంలో ఎదురైన అనేక సవాళ్లను అధిగమించి.. ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ అందజేసే స్థాయికి ఎదిగాం" అని జైశంకర్ తెలిపారు.

పశ్చిమ ఆఫ్రికా మిషన్‌లో భాగంగా జైశంకర్ నైజీరియాలో పర్యటిస్తున్నారు. వ్యాపారపరంగా భారత్-నైజీరియాల మధ్య సహాయసహకారాలపై అక్కడి పారిశ్రామికవేత్తలతో ఆయన చర్చించినట్లు తెలిపారు. అంతకుముందు పశ్చిమ ఆఫ్రికాలోని భారత రాయబారులతో సమావేశమయ్యారు.

## అంగన్‌వాడీల తొలగింపునకు ఆదేశాలు

–ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కార్మిక సంఘాలు

– 24న ఎపి బందుకు పిలుపునిచ్చిన నేతలు

విజయవాడ,జనవరి22 అంగన్వాడీల ఆందోళనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయ్యింది.. విధుల్లో చేరని అంగన్వాడీలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది.. విధుల్లో చేరని అంగన్వాడీలపై చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సీఎస్ జవహర్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. దీంత పలు జిల్లాల నుంచి కలెక్టర్లు.. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకునే దిశగా చర్యలకు ఉపక్రమించనున్నారు కలెక్టర్లు. సుదీర్ఘకాలంగా ఉద్యమం చేస్తున్న అంగన్వాడీలు.. వివిధ రూపాల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, వీరిపై సీరియస్ అయిన ప్రభుత్వం ఎస్మా ప్రయోగించింది.. అయినా వారు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా.. ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ బంద్‌కు ఏపీ ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చాయి. ఈ నెల 24 తేదీన అందరూ బంద్ పాటించాలని ట్రేడ్ యూనియర్లు పిలుపునిచ్చాయి. పోరాడుతున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలకు మద్దతుగా ఈ పిలుపునిచ్చారు. వైసీపీ మినహా రాజకీయ పార్టీలన్నీ బంద్‌కు మద్దతు ఇచ్చేఅవకాశాలు ఉన్నాయి. ఒక లక్షా ఐదువేల మంది అంగన్వాడీ మహిళ శ్రామికుల జీతభత్యాలు, పనిభారలు తదితర సమస్యలపై సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడీ సంఘాల ఆధ్వర్యంలో గత 42 రోజులుగా సమ్మె జరుగుతున్నది. వారి డిమాండ్లకు మద్దతుగా ప్రజలనుండి సేకరించిన కోటి సంతకాలను జగన్ కి సమర్పించడానికి విజయవాడ వస్తున్న అంగన్వాడీలపై పాశవికంగా పోలీసులతో దాడి చేయించారన ట్రేడ్ యూనియన్ నేతలు ఆరోపించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అత్యంత నిరంకుశమైనదన్నారు. నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న దీక్షా శిబిరంపై తెల్లవారుజామున 3 గంటలకు నిరాహారదీక్ష శిబిరాన్ని కూల్చాయి. దీక్షలు చేస్తున్న నాయకులను దూరప్రాంతాలకు తరలించి నిర్బందించారు. వారి ఆరోగ్యాన్నికూడా పట్టించుకోలేదు. కరెంటు తీసివేసి ఆడవాళ్ళను కూడా మగ పోలీసులే అరెస్టులు నిర్వహించి అరగంట పాటు యుద్ధభూమిని తలపించారు. దీక్షలకు మద్దతుగా పాల్గొన్న సుమారు 2 వేల మంది అరెస్టుచేసి మచిలీపట్నం, నూజివీడు తదితర సుదూర ప్రాంతాలకు తరలించారు. లక్ష మందికి పైగా అంగన్వాడీలు చాలిచాలని జీతాలతో జీవిస్తున్న మహిళా కార్మికులపట్ల రాష్ట్ర ప్రభుత్వ పాశవిక విధానానికి వ్యతిరేకంగా, బాధిత అంగన్వాడిలకు సంఘీభావంగా రాష్ట్ర బంద్ చేయడం అవసరమని రాష్ట్ర అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు భావించాయి.

మంగళవారం
23 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త

# సంపాదకీయం

## అయోధ్య చరిత్ర ... ఓ సువర్ణాధ్యాయం !

రామనామంతో అయోధ్య మార్మోగింది. ప్రపంచమంతా పులకించింది. రామ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగవైభవంగా సాగింది. నభూతో..నభవిష్యత్ అన్నట్లుగా రామరాజ్యానికి అంకురార్పణ జరిగింది. దేశమంతా రామనామజపం చేస్తునన పుణ్యకాలంలో.. అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. వేదోక్తంగా అయోధ్య రాముడికి ప్రధాని మోడీ చేతులమీదుగా ప్రాణప్రతిష్టాపన జరిగింది. వందల ఏళ్ల కలను సాకారం చేయగా..ఈ తరం అద్భుత అవకాశాన్ని వీక్షించారు. 2025 జనవరి 22 చరిత్రలో సువర్ణాధ్యాయంతో మిగిలిపోనుంది. దేశ చరిత్రలో అయోధ్య..అంటే జనవరి ఒక చారిత్రక ఘట్టంగా నిలవనుంది. ఆగస్ట్ 15ను మించి చిత్రలో లిఖితం కానుంది. భవ్య,దివ్య రామమందిర నిర్మాణంతో పాటు..ప్రాణప్రతిష్ఠతో వందల ఏళ్ల దుర్మార్గానికి చరమగీతం పాడినట్లు అయ్యింది. ప్రాణప్రతిష్ట విజయవంతం కానుండండంతో ఇక ప్రజలంతా అయోధ్య రాముడి దర్శనం చేసుకునే వీలు కలిగింది. ఈ క్రమంలో అయోధ్య కోసం అమరులైన ఎందరో సాధువులు, సంతుల, కరసేవకులు వారి జీవితాలు ధన్యం అయ్యాని భావించాలి. వారిని మనమంతా నిరంతరం స్మరించుకోవాలి. మొత్తంగా ఇప్పుడు వందల ఏళ్ల కల సాకారమయ్యింది. అయోధ్యలో రామయ్యకు దివ్యమైన భవ్యమైన మందిరం కట్టడం ద్వారా ముష్కర దాడులకు సమాధానం చెప్పగలిగాం. 500 ఏళ్ల పోరాటంలో అయోధ్య ఒక విజయ చిహ్నంగా నిలిచిపోగలదు. అయోధ్య ప్రాణప్రతిష్ఠ దివ్య ముహూర్తం 84 సెకండ్లపాటు కొనసాగింది. మధ్యాహ్నం 12:29:03 గంటల నుంచి 12:30:35 వరకు కొనసాగింది. ఈ సమయంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఎన్నాళ్లో వేచిన జనహృదయం ఉప్పొంగేలా ..రామభక్తులంతా ఆ బాలరాముని దర్శనం కోసం తపిస్తున్న కల సాకార మయ్యింది. అల సాకేతపురిలో జన్మించి.. సరయూ నది ఒడ్డున ఆటలాడి.. తండ్రిమాట జవదాటని పితృవాక్య పరిపాలకుడిగా ఎదిగి.. ప్రజా హృదయ సామ్రాట్టుగా విరాజిల్లుతున్న ఆదర్శ పురుషుడు, అవతారమూర్తి ప్రాణప్రతిష్ఠ సుముహూర్తం అంతా అనుకున్నట్లుగా పూర్తి కావడం భారీతీయులకు గర్వకారణం. బాలరాముడి నేత్రోన్మీలనాన్ని తిలకించిన జనం పులకరించారు. మరపురాని ఈ వేడుకలను కనులారా వీక్షించేందుకు.. సంబరాల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకుని ఆ జ్ఞాపకాలను మనసు పొరల్లో దాచుకునేందుకు.. దేశం నలుమూలల నుంచి తరలి వచ్చి భక్తులతో అయోధ్యాపుర వీధులన్నీ నిండి పోయాయి. లౌడ్ స్పీకర్లలో వినిపించే రాముడి పాటలతో.. రామయ్య భజనలతో మారుమోగాయి!! రెపరెపలాడుతూ ఎగిరే రామ ధ్వజాలతో.. రామనామ సంకీర్తన చేసే సాధుసంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందడి నడుమ.. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలు అయ్యింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొని రాముడి విగ్రహం కళ్లకు కట్టిన పుసుపు వస్త్రాన్ని తొలగించి తొలి దర్శనం అందుకున్నారు. మొత్తంగా అయోధ్య ఘట్టం భారతీయ సంస్కృతీ సంప్రదయా లకు చిరునామాగా నిలవనుంది. వేలాది మంది బలిదానాలకు సమాధానం దక్కింది. దాదాపు 500 ఏళ్ల కల సాకారం అయ్యింది. ఈ ఉద్విగ్న ఘట్టంలో ప్రజలంతా మమేకం కావడం..ప్రపంచ వ్యాప్తంగా రామనినాదం మార్మోగం మరువలేని అనుభూతి కానుంది. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా సాగింది. ఈ అద్భుతమైన, అరుదైన ఘట్టాన్ని చూసేందుకు, శ్రీరాముడి ఆశీస్సులు పొందేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు సహా రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులతో పాటు దేశ నలుమూలల నుంచి భక్త జనులు అయోధ్యకు తరలి వచ్చారు. గత పది రోజులుగా అయోధ్యలో ప్రాణప్రతిష్ఠాపన క్రతువులను వేదోక్తంగా నిర్వహించారు. అయోధ్యకు వెళ్లలేక, ఈ అద్భుత క్షణాలను నేరుగా ఆస్వాదించలేకపోతున్నా మని భావించిన కోట్లాది రామ భక్తులు టీవీల ముందు అఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించారు. ఈ మొత్తం వ్యవహారంలో అంలే గత దశాబ్ద కాలంలో ప్రధాని మోడీ తీసుకున్న చొరవ, సుప్రీం తీర్పు, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు కారణంగా అయోధ్య వ్యవహారం కొలిక్కి వచ్చింది. ఇందులో రాజకీయం లేదు. రాజకీయ జోక్యం లేకుంటే అయోధ్య పరిష్కారం అయ్యేది కాదు. ఈ మాత్రం జ్ఞానం లేని కాంగ్రెస్‌తో పాటు, విపక్ష నేతలు దీనిని రాజకీయం చేసి అభాసు పాలయ్యారు. ప్రజలతో కలసి నడవాలన్న జ్ఞానాన్ని పొందలేదు. రామమందిరం ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దాదాపు 2 గంటల పాటు మంగళ ధ్వనులు ప్రతిధ్వనించాయి. దీనికోసం భారతీయ సంప్రదాయానికి చెందిన ఘటం (ఏపీ), మృదంగం, నాదస్వరం (తమిళనాడు), వీణ (కర్ణాటక) తదితర 50 రకాల సంప్రదాయ సంగీత వాయిద్యాలను సిద్ధం చేశారు. 22న ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. దాదాపు 70 సంవత్సరాల పాటు ఒక గుడారానికి పరిమితమై అక్కడే పూజలందు కుంటున్న పాత రామ్ లల్లా... 21న రాత్రి శయన హారతి అనంతరం 22న సోమవారం కొత్త ఆలయంలో మేల్కొన్నారు. ఆదివారం రాత్రి హారతి తర్వాత పాత విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన రామమందిరంలోకి తరలించారు. అలాగే లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, స్వామి హనుమ విగ్రహాలను కొత్త ఆలయంలోకి తీసుకెళ్లారు. దశాబ్దాల అనంతరం ఈ నెల 20, 21వ తేదీల్లో పాత ఆలయం మూసి ఉండటంతో భక్తులకు వరుసగా రెండు రోజుల పాటు రామ్ లల్లా దర్శనం లభించలేదు. ఇప్పుడు వారందరికీ ఆయన కొత్త మందిరంలో దర్శన భాగ్యం కలిగించనున్నారు.

కొత్తగా ప్రతిష్ఠించే బాల రాముడి విగ్రహం ముందు భాగంలోనే.. ఈ విగ్రహాలను కూడా ఉంచుతారు. రామ్‌లల్లా పాత విగ్రహం ఎత్తు కేవలం ఆరు అంగుళాలు మాత్రమే కాగా, మిగిలిన విగ్రహాలు అంతకంటే చిన్నవి. ఈ నేపథ్యంలోనే.. పెద్ద విగ్రహాన్ని తయారు చేయించాలని ట్రస్టు నిర్ణయించింది. బాల రాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని సోమవారం (22న) సాయంత్రం అయోధ్య నగరాన్ని 10లక్షల మట్టి దీపాలు వెలిగించారు. నగరంలోని 100 ఆలయాలతో పాటు ఇతర ప్రధాన కూడళ్లను దీపాలతో అలంకరిస్తామని ట్రస్టు అధికారులు వెల్లడించారు.


# అయోధ్యలో ప్రముఖుల సందడి

## సినీరాజకీయ ప్రముఖుల రాక



అయోధ్య,జనవరి22

అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరయ్యారు. ఇక అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్య మొత్తం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ÷ామమందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, గాయకుడు సోనూ నిగమ్ అయోధ్యకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వివేక్ ఒబెరాయ్ మాట్లాడుతూ ఇది అద్భుతమని, మ్యాజికల్ మూమెంట్ అని చెప్పారు. రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి అయోధ్యకు వస్తున్న అతిథులందరికీ ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియచేశారు.క్రీడాకారులు సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోని, సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, రాహుల్ ద్రావిడ్, సౌరవ్ గంగూలీ, అనిల్ కుంబ్లే, మిథాలీ రాజ్, గౌతం గంభీర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, హర్మన్ ప్రీత్ కౌర్, నీరజ్ చోప్రా, విశ్వనాథన్ ఆనంద్, సైనా నెహ్వాల్, పీవీ సింధు, కోచ్ పు÷-లలెల గోపిచంద్, పీటీ ఉష, లియాండర్ పేస్, కరణం మల్లేశ్వరి, కళ్యాణ్ చౌబే, దేవేంద ఝంజడ్లా, భైచుంగ్ భూటియా, బచేంద్రి పాల్, ప్రకాష్ పదుకొనేకు రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానం అందింది. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీ తీవ్రమైన చలి వాతావరణం కారణంగా అయోధ్య ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకాకూ



దదని నిర్ణయించుకున్నట్టుగా తెలుస్తోంది. వయసు, ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. కాగా ఎల్‌కే అద్వానీ ప్రస్తుత వయసు 96 సంవత్సరాలు. బాలీవుడ్ సెలబ్రిటీలు అమితాబ్ బచ్చన్, కత్రినా కైఫ్, విక్కీ కౌశల్, రణ్‌బీర్ కపూర్, అలియా భట్, నిర్మాత రోహిత్ శెట్టి, జాకీ ష్రాఫ్, మాధురీ దీక్షిత్, ఫిల్మ్‌మేకర్ రాజ్‌కుమార్ హిరానీతో పాటు పలువురు సెలబ్రిటీలు సాంప్రదాయ దుస్తులు ధరించి అయోధ్యకు చేరుకున్నారు. వేర్వేరు పుణ్యక్షేత్రాల నుంచి తీసుకొచ్చిన 114 కలశాల పుణ్యజలంతో రామ్‌లల్లా విగ్రహానికి అభిషేకం చేసిన పూజారులు. యోధ్య చేరుకున్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు. ప్రయాణంలో ఆయన వెంట టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ప్రాణప్రతిష్ఠ వేళ దేశవ్యాప్తంగా వీఐపీలు, వీవీఐపీలు అయోధ్యకు తరలివెళ్తున్నారు. ఇప్పటికే చాలా మంది ప్రముఖులు చేరుకున్నారు. రాజకీయ, సినీ, పారిశ్రామిక, ఇతర రంగాలకు చెందినవారు ఈ జాబితాలో ఉన్నారు. మంగళవారం నుంచి భక్తులకు బాలరాముడి దర్శన భాగ్యం కలగనుంది. కాగా.. ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రామ్‌లల్లాకు ముందుగా నివేదించే 56 రకాల భోగ్ ప్రసాదం ఇప్పటికే లఖ్‌నవూ నుంచి అయోధ్యకు చేరుకుంది.

## టైమ్‌స్క్వేర్‌లో ప్రత్యక్ష వీక్షణం

న్యూయార్క్,జనవరి22: న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ ప్రాంతం రామనామజపంతో మారుమోగింది. అయోధ్యలోజరిగే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఇక్కడ ప్రత్యక్ష ప్రసారం చేయనుండటంతో భక్తులు పెద్దయెత్తున టైమ్ స్క్వేర్ కూడలికి చేరుకున్నారు. భారతదేశానికి చెందిన భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి, జై శ్రీరామ్, జయహో రామ్ జీ అంటూ నినాదాలు చేసారు. మరికొందరు రాముడిపై పాటలు పాడారు. భజనలు ఆలపించారు. చాలామంది శ్రీరాముడి బొమ్మ ఉన్న జెండాలు చేతబట్టుకున్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహానికి ప్రధాని నరేంద్ర మోదీ మరి కొద్దిసేపట్లో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ వేడుక చూసేందుకు వేలాదిమంది ఇక్కడికి చేరుకున్నారు.

## అయోధ్యతో పెదముక్తేవి శ్రీ లక్ష్మణయతీంద్రులకు సంబంధం

**ఆనాటి కరసేవలో ముందుండి నడిచిన మహానుభావుడు**




విజయవాడ,జనవరి22 అయోధ్యలో ఇప్పుడు నభూతో అన్నరీతిలో జరుగుతున్న రాంలల్లా ప్రతిష్ఠాపనకు, కృష్ణా జిల్లా పెదముక్తేవి శ్రీ లక్ష్మణయతీంద్రులకు సంబంధం వున్న వాస్తవం చాలా మందికి తెలియక పోవచ్చు. పెదముక్తేవి శ్రీశ్రీశ్రీ సీతారామ యతీంద్రులకు శ్రీ లక్ష్మణ యతీంద్రులు పితృపాదులు... బాబ్రీ మసీదు విధ్వంసం నేపథ్యంలో 1992, డిసెంబర్ 6న బాలరాముడి విగ్రహాన్ని ప్రస్తుతం ప్రతిష్ఠ జరుగుతున్న స్థలంలో స్థాపించిన ఘనత లక్ష్మణుల వారిదే. ఆనాటి కరసేవలో పాల్గొని మార్గదర్శనం చేసిన ప్రముఖ అగ్రశ్రేణి కరసేవకులు వారు. ఉత్తుంగ తరంగంలా ఎగిసిన నాటి కరసేవా ఉద్యమంలో వయసును సైతం లెక్కచేయకుండా పాల్గొని, ఆ క్రమంలోనే ఆరోగ్యం క్షీణించి పరమపదం చేరుకున్నారు. శ్రీ రామచంద్ర ప్రభువు మరొక్కసారి మనకోసం, మనదైన అయోధ్యానగరిలో ఆవిర్భవించబోతున్న ఈ పవిత్ర సమయంలో ఆయన మనమధ్య ఇవాళ భౌతికంగా లేకపోవచ్చు.కాని పరమపదం నుండి వారు ఈ దివ్యమైన, అద్వితీయమైన రామప్రతిష్ఠా ఘట్టాన్ని వారు ఆనందాతిశయంతో, పారవశ్యంతో తిలకిస్తూ వుండివుంటారు..! శ్రీశ్రీ లక్ష్మణయతీంద్రులవంటి అసంఖ్యాక కరసేవకుల స్వప్న సాఫల్యానికి గుర్తుగా ఇవాళ అయోధ్యలో భవ్య రామమందిరం వెలుస్తోంది. ఈ శుభ సమయంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మణ యతీంద్రులను స్మరించుకోవడం చాలా ఆనందంగానూ, ఉద్వేగంగానూ వుంటుంది

## అయోధ్యలో ప్రముఖుల సందడి

అయోధ్య,జనవరి22 అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా కొనసాగుతోంది. 'జై శ్రీరామ్' నినాదాలతో అక్కడి వీధులన్నీ మార్మోగాయి. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు రామ మందిరం వద్దకు చేరుకున్నారు. తెదేపా అధినేత చంద్రబాబు, ప్రముఖ సినీ, క్రీడా ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి, అమితాబ్‌బచ్చన్, సచిన్ తెందూల్కర్, అనిల్‌కుంబ్లే, జాకీ ష్రాఫ్, రామ్‌దేవ్ బాబా తదితరులు వచ్చారు. 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్' అధినేత ముకేశ్ అంబానీ దంపతులు, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అక్కడికి చేరుకున్నారు.

మరోవైపు అయోధ్యలో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ నృత్యాలు, సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రామాయణ ఘట్టాలను వివరిస్తూ పలువురు గాయకులు గీతాలను ఆలపిస్తున్నారు.

## అయోధ్య కార్యక్రమానికి దూరంగా అద్వానీ



అయోధ్య,జనవరి22:అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ హాజరుకాలేదు. అయోధ్య రామమందిర పోరాటంలో ఆయన రథసారథిగా నిలిచారు. అయితే అయోధ్యలో విపరీతమైన చలి గాలుల కారణంగా ఆయన ఆరోగ్యం దృష్ట్యా ప్రాణ ప్రతిష్ఠకు హాజరుకాలేదని తెలుస్తోంది. ఆయనతోపాటు బీజేపీకి చెందిన మరో సీనియర్ నేత మనోహర్ జోషి కూడా ఈ కార్యక్రమానికి రాలేదు. 'వాతావరణం చల్లగా ఉండటంతో ఇరువురు నేతల వయసును పరిగణలోకి తీసుకుని అయోధ్యకు రావొద్దని సూచించాం. దీనికి వారు అంగీకరించారు' అని రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ గతంలో తెలిపారు. అయితే ఇద్దరు నేతలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని వీహెచ్‌పీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. అప్పటి నుంచి వీరి రాకపై సందిగ్ధం ఏర్పడింది. చలి గాలుల ప్రభావంతో అద్వానీ, జోషీలు అయోధ్యకు రావడం శ్రేయస్కరం కాదని వైద్యులు చెప్పడంతో ఇరువురు నేతలు సోమవారం జరిగిన కార్యక్రమానికి రాలేకపోయారు. 2023 డిసెంబర్‌లో రామమందిరం ప్రారంభోత్సవానికి హాజరు కావాల్సిందిగా ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీలను వీహెచ్‌పీ ఆహ్వానించింది.

## శ్రీరామప్రాణప్రతిష్ఠ సమయం స్పైస్‌జెట్ ప్రత్యేక ఆఫర్

న్యూఢిల్లీ,జనవరి22 అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ప్రత్యేక సేల్‌ను ప్రారంభించింది. అందులో భాగంగా కనిష్ఠంగా రూ.1,622 నుంచే టికెట్ల ధరలు ప్రారంభమవుతున్నట్లు తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలన్నింటికీ (వన్‌-వే) ఈ సేల్ వర్తిస్తుందని పేర్కొంది. స్పైస్‌మ్యాక్స్, యూఫస్ట్ వంటి యాడ్‌-ఆన్‌లు సహా సీట్ల ఎంపిక ఛార్జీలపై అదనంగా 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. ఈ సేల్‌లో భాగంగా టికెట్ బుక్ చేసుకున్నవారు విమానం బయలుదేరడానికి 96 గంటల ముందు వరకు ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు.

జనవరి 22 నుంచి 28 మధ్య బుక్ చేసుకునే టికెట్లకు మాత్రమే ఈ ఆఫర్ వస్తుంది. జనవరి 22 నుంచి 2024 సెప్టెంబర్ 30 మధ్య ప్రయాణించాల్సి ఉంటుంది. ముంబయి-గోవా, దిల్లీ-జైపుర్, గువాహటి-బాగ్‌డోగ్రా వంటి ప్రముఖ మార్గాల్లో కనిష్ఠ ధర అయిన రూ.1,622 వర్తించనుంది. అయోధ్యకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చడంలో భాగంగా స్పైస్‌జెట్ (÷ఔతిఇ।ఏ।బి) ఇప్పటికే వివిధ నగరాల నుంచి ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక విమానాలను ప్రారంభించనుంది. ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని వేడుకకు హాజరవుతున్న వారి కోసం ఆదివారం ప్రత్యేక విమానాన్ని నడిపింది. ఎం-సైట్, మొబైల్, యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్లు, ప్రత్యేక ట్రావెల్ ఏజెంట్ల వద్ద బుక్ చేసుకున్న అన్ని టికెట్లపై ఈ ఆఫర్ వర్తిస్తుంది.

## రామనామ సంవత్సరం ఆరంభం

**కూర్మద్వాదశి పుణ్యతిథితో కొత్త చరిత్ర**

అయోధ్య,జనవరి22 ఎన్నేళ్లుగానో ఎదురుచూస్తున్న రామమందిరం కల సాకారమైంది. భక్తులకు కనువిందు చేయడానికి అందాల బాలరాముడు అయోధ్యలో కొలువుదీరాడు ఈరోజు. నవనిర్మిత రామ మందిరంలో నీల మేఘశ్యాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని దేశమంతటా సంబరాలు జరుగుతున్న వేళ... రామజన్మభూమి అయిన అయోధ్యలో చిన్నారి రాముడి విగ్రహం ఎప్పటినుంచో ఉంది. ఆ విగ్రహానికి నిత్యపూజలు జరుగుతున్నాయి. భక్తులు దర్శించుకుంటున్నారు.కానీ కళ్లు తిప్పుకోలేని అద్భుతమైన కట్టడాలతో ప్రపంచ వారసత్వ సంపదగా పేరొందిన పలు ఆలయాలున్న దేశంలో... రాముడి గుడి లేని ఊరు ఊరే కాదు అనుకునే దేశంలో... జగదభిరాముడి జన్మస్థలమైన అయోధ్యలోనే రాముడికి గుడి లేని స్థితి ఇన్నాళ్లూ నెలకొంది. ఆ పరిస్థితికి ఇప్పుడు తెరపడింది. రామ జన్మభూమిలో కనీవినీ ఎరగని

రీతిలో ఆలయాన్ని నిర్మించాలన్న భక్తుల కల ఇన్నేళ్లకు నిజమైంది. అంచెలంచెలుగా నిర్మితమవుతున్న రామమందిరం ఈ ఏటిని రామనామ సంవత్సరంగా మార్చేసింది. జనవరి 22- హిందూ కేలండరు ప్రకారం- పుష్యమాసం, శుక్లపక్ష ద్వాదశి. దీన్నే కూర్మ ద్వాదశి అని కూడా అంటారు. విష్ణుమూర్తి దశావతారాల్లో రెండోదైన కూర్మావతారాన్ని ధరించిన రోజు అది. క్షీరసాగర మథనం సమయంలో కూర్మావతారంలో భూమాతను మోసిన సందర్భం. రాముడు కూడా విష్ణు అవతారమే కాబట్టి ఈ రోజును ఆయనకూ శుభదినంగా పరిగణించారు. ఏదైనా మంచి పని చేయడానికి అనువైన రోజుగా దీన్ని భావిస్తున్నారు. ఈరోజు మధ్యాహ్నం 84 సెకన్ల పాటు దివ్యమైన ముహూర్తం ఉంది. 12.29 నిమిషాల 8 సెకన్ల నుంచి 12 గంటల 30 నిమిషాల 32 సెకన్ల వరకు ఉండే ఈ సమయంలోనే రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేసారు...

## సూరత్ బాలిక ఔదార్యం

**రామమందిరానికి ఏకంగా 52లక్షల విరాళం**


సూరత్,జనవరి22(ఆర్ఎన్ఎ): సూరత్‌కి చెందిన14 యేళ్ల బాలిక అయోధ్యలోని అయోధ్యలోని శ్రీరామ మందిరానికి విశేష విరాళం అందించింది. అయోధ్య రామ మందిరానికి ఏకంగా రూ.52 లక్షలు విరాళంగా ఇచ్చింది. రామ కథలను చదివి, వాటిని చెప్పేందుకు పలు ప్రదర్శనలు ఇచ్చింది. ఇలా బాలికకు 10 సంవత్సరాల వయస్సు నుంచి రామ కథలు చెబుతూ సేకరించిన విరాళాలను అయోధ్య రామమందిరం నిర్మాణానికి విరళంగా అందించింది. ఇంత చిన్న వయసులో అంతపెద్ద మొత్తం విరాళంగా అందించిన బాలిక ప్రస్తుతం అందరి ప్రసంశలు అందుకుంటోంది. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన భవికా మహేశ్వరి అనే 14 ఏళ్ల బాలిక అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరుగుతోందని తెలుసుకోంది. అందుకు ప్రజలు తమకు తోచినంత విరాళాలు అందిస్తున్నారనే విషయం బాలిక చెవిన పడింది. అంతే.. తానూ ఆలయానికి విరాళం అందించాలని అనుకుంది. అప్పటి నుంచి బాలరాముడి కథలు చదవడం ప్రారంభించింది. తాను చదివిన కథలను కొవిడ్ ఐసోలేషన్ సెంటర్లు, లాజ్‌పూర్ జైలు, బహిరంగ సభల్లో ప్రజలకు చెప్పింది. 2021లో లాజ్‌పూర్ జైలులో ఉన్న దాదాపు 3200 ఖైదీలకు రాముడి కథలను చెప్పగా వారు రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. అలా భవికా తాను 11 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకూ 50 వేల కిలోమీటర్లు ప్రయాణించి రాముడి కథలు చెబుతూ 300పైగా ప్రదర్శనలు ఇచ్చింది. వాటి ద్వారా మొత్తంగా రూ.52 లక్షల వరకూ సేకరించింది. తాను సేకరించిన మొత్తం నగదును అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఇచ్చి తన కలను నెరవేర్చుకుంది. ఈ క్రమంలో బాలిక భవికా కేవలం రాముడి గాథను ప్రదర్శించడ మే కాకుండా 108కిపైగా వీడియోలను రికార్డు చేసి వాటిని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసింది. ఆ వీడియోలను దేశ వ్యాప్తంగా దాదాపు లక్ష మంది వీక్షించారు. భావిక భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై ఒక పుస్తకాన్ని కూడా రాసింది. దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపది ముర్మని కలిసి, తాను రాసిన పుస్తకాన్ని బహుకరించింది. ద్రౌపది ముర్ముపై ఆమె రాసిన పుస్తకం పేరు 'సంఘూష్ సే శిఖర్ తక్'.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా రామనామం

నెల్లూరు,జనవరి22అయోధ్యలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో జిల్లాలో విశేష కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవాలు, భజనలు, సంకీర్తనలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అశేషంగా వేల సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్ని ఆలయాలు జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తుతున్నాయి. ఆధ్యాత్మికతలో భక్తులు మునిగి తేలుతున్నారు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో విశేష కార్యక్రమాలు చేపట్టారు. చిన్నారుల దేవతామూర్తుల వేషధారణలు అందరినీ అలరించాయి. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సతీమణి ఉషమ్మ, కుమార్తె దీపావెంకట్‌ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు

**- నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి**



అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ చారిత్రకమైన రోజు అని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు.నేడు ఆయన అయోధ్యలో జరుగుతున్న కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రపంచం యుద్ధాలు, హింస నుంచి బయటపడాలి. అలా చేయడమే మన బాధ్యత. ఇదే అయోధ్య సందేశం. ఇది కచ్చితంగా చరిత్రలో నిలిచిపోయే రోజు. రాముడు.. మానవులకు ఆదర్శం. మనం ఆయన్ను ఆరాధిస్తున్నప్పుడు కరుణ, సోదరభావం, న్యాయంతో జీవించడం అనేది మనలో అసలైన సవాలు" అని కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు.రామరాజ్యం మొదలైంది..: ఆచార్య సత్యేంద్ర దాస్‌ప్రాణప్రతిష్ఠ సందర్భంగా రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ మాట్లాడుతూ రామరాజ్యం మొదలైందని తెలిపారు. "నేడు ప్రాణప్రతిష్ఠ నుంచి రామరాజ్యం మొదలైంది. అన్ని అసమానతలు తొలగిపోతాయి. ప్రతిఒక్కరూ ప్రేమతో జీవిస్తారు. అయోధ్య నుంచి మొదలైన ఈ మార్పు దేశం మొత్తం వ్యాపిస్తుంది. ప్రతిఒక్కరూ సామరస్యంతో జీవిస్తారు.